# సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలి

* **హైదరాబాద్ లో కాంట్రాక్టు కార్మికులు ఆందోళన.**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: సింగరేణిలో ఉన్న 25వేల మంది కాంటాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని, ఇ ఎస్ ఐ తక్షణం అమలు చేయాలి, పెండింగ్ సమస్యల పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి సి అండ్ ఎండి కి సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (ఎస్ సికేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సింగరేణి కాంటాక్ట్ కార్మికులు సోమవారం హైదరాబాదులోని స్టేట్ లేబర్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు కనీస వేతన జీ.ఓ లను తక్షణమే విడుదల చేయాలని , 26 వేల రూపాయల కనీస వేతనం ఇవ్వాలని , సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని స్టేట్ లేబర్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . అనంతరం హైదరాబాదులోని సింగరేణి భవన్ కు వెళ్లి సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కి వినతి పత్రాలను సి అండ్ ఎండి లేక పోవడంతో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భాస్కర్ కి అందించడం జరిగింది. కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లాభాల బోనస్ రూ 5000 ఎటువంటి శత్రువులు లేకుండా ఓబి, నర్సరీలో కోల్ ట్రాన్స్ పోర్ట్ తో సహా అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు అందజేయాలని , సింగరేణి యాజమాన్యం ఇ ఎస్ ఐ కి చెల్లించాల్సింది 6 నెలల అడ్వాన్సును వెంటనే చెల్లించి ఇఎస్ఐ సదుపాయం వెంటనే ప్రారంభించాలని , 2022 లో జరిగిన ఒప్పందంలో పెండింగ్ ఉన్న అంశాలను అమలు చేయాలని, కన్వెయన్స్ డ్రైవర్లకు యాజమాన్యం చెల్లిస్తున్న వేతనాలను నేరుగా అందించాలని , నర్సరి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని , తదితర సమస్యలపై వినతి పత్రాలను అందజేయడం జరిగింది. వినతి పత్రాల పై స్పందించిన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భాస్కర్ సమస్యలను సీ అండ్ ఎం డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (ఎస్ సికేఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు గట్టు మహేందర్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు సభ్యులు, రవివర్మ రాజేష్, సతీష్ తదితరులు నాయకత్వం వహించారు.

## నిరుపేదల ఇళ్ల నిర్మాణానికి సామాగ్రి అందజేత



తలకొండపల్లి, ప్రజాస్ఫూర్తి : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా సోమవారం పెట్టమల మాల చంద్రమ్మ భర్త బాలయ్య (మహేష్ ) ఇంటి నిర్మాణాల కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత తలకొండపల్లి మాజీ ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా ఇటుక, సిమెంట్ ఇప్పించారు. నిరుపేద కుటుంబానికి పెట్టమల మాల చంద్రమ్మ భర్త స్వర్గీయ బాలయ్య (మహేష్ )ఇంటి నిర్మాణానికి సహకరించిన తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ముకురాల అశోక్ గౌడ్ , కావాలి కృష్ణ, ముకురాల ఆంజనేయులు గౌడ్, నాగేష్ యాదవ్, మహేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ సెక్టార్ లో ఘనంగా అంగన్వాడీ టీచర్లు ఆయాల పదవీ విరమణ



తలకొండపల్లి, ప్రజాస్ఫూర్తి : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ సెక్టార్ లోని అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి, యశోదమ్మ, ఆయాలు, టి రామచంద్రమ్మ, సి బాలమ్మ,పదవీ విరమణ సందర్భంగా వారికి వెల్జాల్ లో పూలమాలలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో తిరుమల సుప్రవైజర్ తిరుమల అంగన్వాడీ టీచర్లు వసంత లక్ష్మి, నస్రీన్ బేగం, భూషణమ్మ, ఏం పద్మ, వి.నిర్మల, జయమ్మ, ఎస్ పద్మ,బి. కమల, వి చంద్రకళ, అన్నమ్మ, విజయ, అంజమ్మ, చిట్టి, స్వరూప, ఎస్ రాజమణి, కృష్ణవేణి , బి .సుధారాణి, ఏ .లక్ష్మమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన గొప్ప వ్యక్తి బత్తిని పరశురాములు గౌడ్

**- మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన గొప్ప వ్యక్తి బత్తిని పరశురాములు గౌడ్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. ముస్తాబాద్ మండల జెఏసి కన్వీనర్ బత్తిని పర్శ రాములుగౌడ్ ఇటీవల కనుమూయగా, దశదిన కర్మ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్శ రాములు గౌడ్ కుటుంబ సభ్యులతో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చే కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి ఫోన్ ద్వారా మాట్లాడించారు. ఈ సందర్భంగా పరశురాములు కుటుంబానికి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తెలంగాణ కోసం పరశు రాములు గౌడ్ చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నూతన ఏఎంసీ చైర్మన్ రాణి నర్సయ్య, మాజీ సర్పంచ్ ఓరగంటి తిరుపతి, మాజీ జడ్పిటిసి యాదగిరి గౌడ్, తోట ధర్మేందర్, తదితరులున్నారు.

## బెస్ట్ ఎంక్వయిరీ ఆఫీసర్" గా ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఏఎస్సై బి.తిరుపతిరావు



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: వర్టికల్స్ వారీగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ప్రతిభ కనపరిచిన అధికారులకు ఇటీవల తెలంగాణ రాష్ట్ర డీజీపి జితేందర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లా నుండి జూలూరుపాడు పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న బి.తిరుపతిరావు "బెస్ట్ ఎంక్వయిరీ ఆఫీసర్" గా డీజీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం ఏఎస్ఐ తిరుపతిరావు ని ప్రత్యేకంగా అభినందించారు.పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన విధులను బాధ్యతతో,నిబద్ధతతో నిర్వర్తిస్తే ఎప్పటికైనా తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రాణాప్రతాప్ , తదితరులు పాల్గొన్నారు.

## భాధితుల సమస్యలపై విచారణ చేపట్టి పరిష్కారించాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అట్టి సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. సోమవరం ఇట్టి కార్యక్రమంలో మొత్తం 15 మంది భాదితులు ఎస్పీని స్వయంగా కలిసి తమ సమస్యలను తెలుపుకున్నారు. ఇందులో 04గురు భాధితులు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో తమ ఫిర్యాదుల మేరకు నమోదైన కేసులలో జాప్యం జరగకుండా విచారణ జరిపించి తమకు న్యాయం చేకూర్చాలని కోరుతూ కేసుల వివరాలను ఎస్పీ కి తెలియజేసారు.ముగ్గురు భాదితులు తమ భూమికి సంభందించిన విషయంలో న్యాయం కోరుతూ ఫిర్యాదు చేశారు. ఇద్దరు భాధితులు తమ ఇండ్లలో జరిగిన దొంగతనం కేసుల విషయమై దొంగలను పట్టుకుని పోగొట్టుకున్న తమ సొత్తును తమకు అందేవిధంగా చేసి తమకు న్యాయం చేకూర్చాలని కోరారు.నలుగురు బాధితులు కుటుంబ కలహాల గురించి నమోదైన కేసుల విషయమై ఫిర్యాదు చేయడమైనది.మరో రెండు ఫిర్యాదులు తమ అసోసియేషన్స్ విషయమై కొంతమంది వ్యక్తులు అక్రమాలకు పాల్పడుతున్నారని,వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు.ఇట్టి భాధితుల విషయంలో వెంటనే విచారణ చేపట్టి భాధితులకు న్యాయం చేకూర్చాలని సంభంధిత అధికారులకు ఎస్పీ ఆదేశించారు.

## నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే ఉపేక్షించేదిలేదు

* **నిర్మాణ పనులపై స్థానికులు దృష్టి సారించాలి**

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: (చుంచుపల్లి ) నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న సిసి రోడ్లు, డ్రైన్లు, ఇతర అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే ఉపేక్షించేదిలేదని, ఎలాంటి లోపాలున్నా అధికారులు భాధ్యత వహించాల్సివుంటుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ కాలనీలో రూ.67 లక్షల డిఎంఎఫ్టి నిధులతో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైనేజి నిర్మాణాలకు సోమవారం ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ డిఎంఎఫ్టి, ఎస్డీఎఫ్, ఎన్ఆర్జిఎస్ తదితర పధకాల క్రింద విడుదలైన నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనుల శరవేగంగా కొనసాగుతున్నాయని, ఇప్పటికే డెబ్బై శాతం మేర పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలి ఉన్న రోడ్లు, డ్రైనజీలలకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. విద్యానగర్ పరిధిలోని చింతల చెరువు అభివృద్ధికి రూ.కోటి మంజూరయ్యాయని పనులు పూర్తయితే ముంపు సమస్య తిరుతుందన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, తహసీల్దార్ ప్రసాద్, ఎంపిడివో అశోక్ కుమార్, డి ఈ సత్యనారాయణ, ఏఈ నాగేందర్, మతిన్, స్థానికులు చీకటి కార్తిక్, మాధవరావు, కృష్ణమూర్తి, శ్రీనివాసరెడ్డి, లక్ష్మణ్, ప్రసాద్, రామకృష్ణ, రవి, బాబు, కృష్ణ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలి : ఎమ్మెల్యే



ప్రజాస్ఫూర్తి, నాగారం: రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. సోమవారం నాగారం మండల కేంద్రంలో ఆగ్రో ఫెడ్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్స్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయమని ఆయన అన్నారు. ఈ సీజన్ నుండి రైతులు పండించిన 500 రూపాయల బోనస్ అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. జనవరి ఒకటో తారీకు నుండి రేషన్ షాపుల ద్వారా ప్రజలకు సన్న బియ్యం అందజేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారని అన్నారు. రైతులు వరి పత్తితో పాటు చిరు ధాన్యాల వైపు మొగ్గు చూపాలని సూచించారు. రైతు రుణమాఫీ కింద నాగారం మండల పరిధిలో 45 కోట్ల 69 లక్షల పై చిలుకు రుణమాఫీ చేయడం గర్వించదగ్గ విషయమని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయం ముఖ్యమంత్రి ఫోటో పెట్టాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు అమ్మి రైతులని మోసం చేయవద్దని కోరారు. నాఫెడ్ సంస్థల ద్వారా అందే ప్రయోజనాలను రైతులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బ్రహ్మయ్య ఎంపీడీవో ధారా శ్రీనివాస్ ఏవో కృష్ణ కాంత్ ఏపిఎం శోభారాణి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆకుల బుచ్చిబాబు నియోజకవర్గ నాయకులు సుంకరి జనార్ధన్ మండల పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య పిఎసిఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకట భిక్షం అనంతుల వెంకటయ్య కడారి సోమయ్య సైదులు నా ఫెడ్ సంస్థ సీఈవో మల్లేష్ చైర్మన్ కోడి కంటి సంధ్య వైస్ చైర్మన్ కుంభం లింగయ్య డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

* **మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**



మేడ్చల్ ప్రతినిధి, (ప్రజాస్ఫూర్తి ) : ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 63 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి , జిల్లా రెవిన్యూ అధికారి జె ఎల్ బి హరిప్రియకి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు.

## మియాపూర్ లో వివాహిత దారుణ హత్య



శేరిలింగంపల్లి, ప్రజాస్ఫూర్తి : ఓ మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళ్ళితే.... మియాపూర్ సీబీఆర్ ఎస్టేట్ లో నివాసం ఉంటున్న స్పందన (29) భర్త వినయ్ కుమార్ ఓ ప్రైవేట్ బ్యాంక్ లో పని చేస్తున్నాడు. సోమవారం ఉదయం తాళం వేసి వున్న ఇంటిలోకి ఓ అగంతకుడు హత్య చేసినట్టు కుటుంబీకులు తెలిపారు. హత్యకు కారణాలు తెలియాల్సి ఉన్నది. కొద్దీ రోజులుగా భార్య భర్త ల మధ్య గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతంలో కోర్ట్ లో విడాకుల కేసు నడుస్తున్నట్లు తెలుస్తోంది. సుమారుగా ఉదయం 10 నుండి 11 గంటల మధ్య జరిగిందని అంచనా వేస్తున్నారు.మియాపూర్ పోలీసులు, క్లూస్ టీం చేరుకొని ఆధారాలు సేకరిస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది

## ప్రజా సమస్యలపై కార్పొరేటర్ పాదయాత్ర



మల్కాజిగిరి, ప్రజాస్ఫూర్తి : మల్కాజిగిరి నియోజకవర్గం, విష్ణుపురి ఎక్సటెన్షన్ కాలనీ లో సోమవారం కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ శ్రావణ్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో చెత్త సేకరణ పైన అవగాహన కల్పించారు. ఇళ్ల చుట్టూ ఉన్న మట్టి దిబ్బలను ఎత్తలాని ఇళ్ల యజమానులకు , రోడ్ల పై వున్న గ్రీన్ వేస్ట్, డెబ్రిస్ లను ఎత్తలాని జి. హెచ్. ఎం. సి అధికారులకు సూచించారు. కాలనీలో వీధి దీపాల సమస్యలను పరిష్కరించాలని అడిషనల్ కమీషనర్ సత్యనారాయణని కోరారు. త్వరలో ఇంజనీరింగ్ పనులను పూర్తి చేస్తామని కాలనీ వాసులకు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు శ్రీనివాస్ యాదవ్, నాగరాజ్, శర్మ, బాబు నాయక్, బి. టీ నాక్, రవీందర్, రాంచేందర్, సతీష్,రాజు, బాలన తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం



ప్రజాస్ఫూర్తి, నాగారం: మండల పరిధిలోని వర్ధమానుకోట ఎస్సీ కాలనీలో పౌర హక్కుల సమావేశం మండల వెల్ఫేర్ ఆఫీసర్ సోమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజలకు ఎస్సీ ఎస్టీ చట్టంపై అవగాహన కల్పించారు. ఎస్సీ విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కాలర్షిప్ స్కీమ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ షాహిన్ బేగం, పంచాయతీ సెక్రెటరీ అంబేద్కర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ప్రజాస్ఫూర్తి, నాగారం: నాగారం మండలంలోని ఫణిగిరి గ్రామంలో వడ్డేపల్లి సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామిల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5000ల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోడుసు లింగయ్య, మండల నాయకులు యలమకంటి సోమన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు కసిరెడ్డి రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాతి వీరమల్లు, ఎర్ర యాదగిరి, గుంటకండ్ల అశోక్ రెడ్డి , పానుగంటి నరసింహారెడ్డి , ఎండోమెంట్ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్, డైరెక్టర్ రావుల సత్తయ్య, ఉప అధ్యక్షుడు రావుల లింగయ్య , వర్కింగ్ ప్రెసిడెంట్ మందుల వెంకన్న, బత్తుల కరుణాకర్, యాట భాస్కర్ , పంది ఉప్పల, ఎర్ర అంబేద్కర్ తదితర నాయకులు పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్న యువకులు



ప్రజాస్ఫూర్తి , నాగారం: గ్రామాభివృద్ధికి యువకుల సహకారం అభినందనీయం అని మాచిరెడ్డిపల్లె గ్రామస్తులు కొనియాడారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధులు లేక గ్రామంలో లైట్లు లేక అంధ కారంలో కొట్టుమిట్టాడడంతో ఆ గ్రామ యువకులు(మాద అశోక్ ,నాతి మహేష్ , తా దోజు అశోక్ తాడోజు అజయ్, కోదూరు నరేష్, హరీష్, మహేందర్, నాతి భాస్కర్ ,నాతి వికాస్ ,ప్రసాద్ , సట్టు పరశురాములు, సట్టు నవీన్, నరేష్, ప్రవీణ్, నాతి విజయ్) లు చేయి చేయి కలిపి 35 వేల రూపాయలు పోగు చేసి గ్రామానికి సంబంధించిన మొత్తం వీధిలైట్లను కొనుగోలు చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి అప్పగించారు. ఈ సందర్భంగా ఆ యువకులను గ్రామస్తులతో పాటు ఆ గ్రామ మాజీ సర్పంచ్ పసుపులేటి ప్రేమలత వెంకట్ రెడ్డి, ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శీల కృష్ణమూర్తి పిన్నపరెడ్డి సోమిరెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వడ్డే యాదగిరి తో పాటు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బొంతు కమలమ్మ కు నివాళ్ళులర్పించిన పలు పార్టీ నేతలు



కాప్రా , ప్రజాస్ఫూర్తి : హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మాతృమూర్తి బొంతు కమలమ్మ మృతి చెందడంతో చర్లపల్లి లోని వారి నివాసానికి వెళ్లి కమలమ్మ పార్థీవ దేహానికి ఎమ్మెల్యేలు గుంతకంట్ల జగదీశ్వర్ రెడ్డి,బండారి లక్ష్మారెడ్డి,ఆర్కెపూడి గాంధీ,మాజీ ఎమ్మెల్యేలు,గ్యాదారి కిషోర్, బేతి సుభాష్ రెడ్డి,మాజీ చైర్మన్లు గ్యాదర్ బాల మల్లు, ఎర్రోళ్ల శ్రీనివాస్,సతీష్ రెడ్డి, మందమల్ల పరమేశ్వర్ రెడ్డి లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి,ప్రభుదాస్,దేవేందర్ రెడ్డి,బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, కొల్లూరు అంజయ్య,గుడారపు శ్రీనివాస్ రెడ్డి,నేవూరి ధర్మేందర్ రెడ్డి,ప్రవీణ్ ముదిరాజ్ ,సాయి జెన్ శేఖర్,గంధం నాగేశ్వర్,కరిపే ప్రవీణ్,బైరి నవీన్ గౌడ్, కాసం మహిపాల్, రేగళ్ల సతీష్ రెడ్డి, కేశెట్టి ప్రసాద్, బొజ్జ రాఘవరెడ్డి, కొత్త అంజిరెడ్డి, నాదం, జంపాల్ రెడ్డి,శివ గౌడ్,చక్రపాణి గౌడ్, నాగిళ్ళ బాల్ రెడ్డి , సీతారాం రెడ్డి, విద్యాసాగర్ చారి,రాజేశ్వర్ రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి,చిందం బాల నరసింహ వంశరాజ్ , సింగారం శ్రీనివాస్ గౌడ్, కుందనపల్లి నరసింహ,విట్టల్ నాయక్, శివానంద్ కుమార్,చర్లపల్లి రెడ్డి కాలనీ నుండి మల్లాపురం ప్రస్థానం వరకు అంతిమయాత్రలో పాల్గొన్నారు, వీరితో కుటుంబ సభ్యులు కాలనీ ప్రజలు వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామ్మోహన్ ను పరామర్శించిన ఎమ్మెల్యే ఆర్కే పూడి గాంధీ



కాప్రా, ప్రజాస్ఫూర్తి: మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తల్లి బొంతు కమలమ్మ స్వర్గస్తులైనారని తెలిసికొని శేరిలింగం పల్లి ఎమ్మెల్యే,పబ్లిక్ అకౌంట్స్ చైర్మన్ అరికెపూడి గాంధీ వచ్చి కమలమ్మ పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,కూడా పరామర్శించారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని , కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..

## వానాకాలం పంట కు సంబంధించి ధాన్యం
# సేకరణ ప్రక్రియను సమగ్ర ప్రణాళికతో చేపట్టాలి

: **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**




ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: వానాకాలపు పంట కొనుగోలుపై సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో పౌర సరఫరాలు, సహకార శాఖ, డిఆర్డీఏ, మార్కెటింగ్, జిసిసి, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం ధాన్యం కొనుగోలుకు ముందస్తుగా కార్యాచరణ రూపొందించుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆరుగాలం కష్టపడి పంట సాగుచేసిన రైతులు ఏ దశలోనూ ఇబ్బందులకు గురికాకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ చేయాలన్నారు. తరుగు, కడ్తా పేరుతో రైతులు నష్టపోకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పూర్తిస్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి జిల్లాలో సాగవుతున్న వరి పంట రకాలను నిర్ణీత ప్రొఫార్మాలో నమోదు చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు సి ఎం ఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. టార్పాలిన్లు, మాయిచ్చర్లు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ అధికారికి సూచించారు. తుకపు బాట్లు తనిఖీ చేయాలని తూనికలు కొలతల అధికారికి సూచించారు. జిల్లాలో అక్రమంగా ధాన్యం తరలింపును అరికట్టాలని, దానికి తగిన చర్యలు చేపట్టాలని రవాణాశాఖ అధికారులుకు ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ త్రినాథ్ , జిల్లా పౌరసరఫరాశాఖ అధికారి రుక్మిణి, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్ , వ్యవసాయశాఖ అధికారి బాబురావు, జిల్లా రవాణా శాఖ అధికారి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ లడ్డూ వివాదంపై సిట్టింగ్ జడ్జితో
## విచారణ జరిపించాలి

* **వి హెచ్ పి డిమాండ్**



మల్కాజిగిరి, ప్రజాస్ఫూర్తి : టీటీడీ లడ్డూ వివాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలంటూ విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తోంది. ఈ క్రమంలో భాగంగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మల్కాజ్ గిరి చౌరస్తాలో చేపట్టిన కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రాంత ఉపాధ్యక్షురాలు భేరి సునీత, చిన్నజీయర్ స్వామి శిష్యులు శ్రీమాన్ సౌమిత్రి వేణు గోపాలాచార్యులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు మాట్లాడుతూ తిరుమల తిరుపతి లడ్డూ వివాదంపై సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించాలని,తితిదే లడ్డూ తయారీలో జరిగిన తప్పులపై రోజువారి విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలి అని,దేవాలయాలలో తిష్ఠవేసిన అన్యమత ఉద్యోగులను వెంటనే తొలగించి, అన్యాక్రాంతమైన దేవాలయాల భూములను తిరిగి స్వాధీనం చేసుకొవాలి అని అన్నారు. హిందూ దేవాలయాలపై ప్రభుత్వ పెత్తనం తొలగించాలి అని దేవాదాయ ధర్మాదాయ శాఖను రద్దు చేసి పూజ్య పీఠాధిపతులు, స్వామీజీలు, ధార్మిక సామాజిక పెద్దల నేతృత్వంలో ధార్మిక పరిషత్ ఏర్పాటు చేసి దేవాలయాల నిర్వాహణ భక్తులకు అప్పగించి దేవాలయాలలో ఉపయోగిస్తున్న పూజ ప్రసాద సామాగ్రిపై తెలంగాణ ప్రభుత్వం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి దేవాలయాల పరిసరాలలోని వాణిజ్య సముదాయాలలో హిందువులు మాత్రమే ఉండాలి అని విశ్వహిందూ పరిషత్ సభ్యులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మల్కాజ్ గిరి జిల్లా వి హెచ్పి అధ్యక్షులు రామనరసింహులు, జిల్లా కార్యదర్శి రజినీకాంత్,మాతృ శక్తి కన్వీనర్ పష్యంతి, జిల్లా సహకార్యదరులు దుర్గా ప్రసాద్, రాజిరెడ్డి, గోపాల్ చారి పరిషత్ సభ్యులు మానిమాల, శివానంద్,పురుషోత్తం, మల్కాజ్ గిరి కార్పొరేటర్ శ్రవణ్, స్థానిక బీజేపీ నాయకులు బాలచందర్ గౌడ్, ఉడుత నవీన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతహిసేవ పై మహిళలకు ముగ్గుల పోటీలు



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: స్వచ్ భారత్ మిషన్ (గ్రామీణ్), స్వచ్ఛతహిసేవ సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగే కార్యక్రమాలలో భాగంగా సోమవారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, డి ఆర్ డి ఓ ఆధ్వర్యంలో మహిళలకి స్వచ్ఛతహి సేవ పై ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు (200) మదికి పైగా మహిళలు ఈ పోటీల్లో పాల్గొనటం జరిగినది.ఈ కార్యక్రమానికి స్వయం సహాయక సంఘ మహిళలు, మెప్మా మహిళలు, ఐసిడిఎస్ మహిళలు , ఐడీఓసీ లో ఉన్న మహిళా ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ ముగ్గుల పోటీ అనేది స్వచ్ఛతే సేవ, స్వచ్ఛదనం పచ్చదనం (అమ్మ పేరు మీద మొక్క), తడి చెత్త , పొడి చెత్త వేరు చేయు విధానం, ఎరువు తయారీ విధానం, ప్లాస్టిక్ నిర్మూలన తిరస్కరించడం, తగ్గించడం, పునర్వినియోగం పైన, మరుగుదొడ్డి నిర్మాణం , వాడకం పై అవగాహన , ఇంకుడు గుంతల నిర్మాణం ఉపయోగాలు మీద ముగ్గులు వేయడం జరిగినది.ఈ కార్యక్రమానానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ విచ్చేసి ముగ్గుల పోటీలలో బహుమతి పొందిన మొదటి, రెండవ, మూడవ స్థానాల గెలుపొందిన మహిళలకు, అయిదుగురు కన్సోలేషన్ విన్నర్స్ కి మరియు పోటీలో పలోగ్న్ ప్రతి మహిళకి సుమారుగా 150 మంది కీ బహుమతులు (జ్యూట్ బాగ్స్) ను ప్రధానం చేయడం జరిగింది. మొదటి స్థానంలో గెలుపొందిన చుంచుపల్లి మండలం, రెండవ స్థానంలో గెలుపొందిన సుజాతనగర్ మండలం, మూడవ స్థానంలో గెలుపొందిన కొత్తగూడెం , ఇల్లందు మునిసిపాలిటీ.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, సిగ్నేచర్ క్యాంపెయిన్ , సెల్ఫీ పాయింట్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కూకట్ పల్లి గ్రామంలో మొదలైన బతుకమ్మ ఉత్సవాలు







(ప్రజాస్ఫూర్తి, కూకట్ పల్లి ) : తెలంగాణ లో అత్యంత వైభవం గా జరుపుకునే బతుకమ్మ పండుగ ఉత్సవాలు కూకట్ పల్లి లో మొదలయ్యాయి. సాధారణంగా పెతరామవాస్య నుంచి బతుకమ్మ ఉత్సవాలు మొదలవుతాయి. కానీ కూకట్పల్లి గ్రామంలో ఆనాది నుంచి ఒకరోజు ముందే మొదలవుతాయి. కానీ ఈ ఏడాది అమావాస్యకు ముందు రోజు మంగళవారం కావడంతో మరో రోజు ముందుగానే అక్కడ ఉత్సవాలు మొదలయ్యాయి. పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చి ఆటలాడి పాటలు పాడారు. వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ రోజా రంగారావు బతుకమ్మ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## బతుకమ్మ పండగ ఏర్పాట్లలో విఫలమైన అధికారులు, ప్రభుత్వం.




కాప్రా, ప్రజాస్ఫూర్తి : మహిళలు ఎంతో ప్రతిష్టత్మాకంగా. ఎంతో సంతోషంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు సంభందించి ప్రతీ ఏటా మహిళలు బతుకమ్మ ఆడుకునే ప్రదేశాలలో గత ప్రభుత్వం అక్కడ కావలసిన లైట్లు,సౌండ్ బాక్స్ అలాగే ప్రత్యేకంగా నీటి కొలనులు ఏర్పాటు చేయించి అక్కడ కావలసిన అన్ని సేవకర్యాలు ఏర్పాటు చేపిస్తుండే కానీ ఇప్పటి ప్రభుత్వం ఇంకా రెండు రోజులు కూడా సమయం లేదు ఇప్పటివరకు బతుకమ్మ ఏర్పాట్లు చేయడం లేదు,నీటి కొలనులు కట్టడం లేదు,ఇతర మున్సిపాలిటీ లలో ఇప్పటికే బతుకమ్మ ఏర్పాట్లకు టెండర్లు కూడా పిలవడం జరిగిందని సమాచారం,కానీ మన కాప్రా మున్సిపాలిటీ లో ఇప్పటివరకు అలాంటి ఊసే లేదు.ఇది ప్రభుత్వ వైఫల్యమా. లేక జిహెచ్ఎంసి అధికారులదా.అర్థం కావడం లేదు. దయచేసి ఇప్పటికైనా బతుకమ్మ సంబరాలకు కావలసిన ఏర్పాట్లను వెంటనే చేయించాలని సంబంధిత జిహెచ్ఎంసి అధికారులను కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ తరుపున కోరుతున్నారు.

## ఇండ్ల మధ్యలోని డంపింగ్ యార్డును తరలించండి..

**ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన వెంకటరమణ హిల్స్ కాలనీ వాసులు**




మేడిపల్లి , (ప్రజాస్ఫూర్తి) : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి వెంకటరమణ హిల్స్ కాలనీలోని ఇండ్ల మధ్యలో ఉన్న డంపింగ్ యార్డును తరలించాలని సోమవారం కార్పొరేషన్ లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో కోఆప్షన్ సభ్యులు చిలిముల జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ డంపింగ్ యార్డు వాసనతో ఇండ్లల్లో ఉండలేక పోతున్నామని,దాని నుండి పిల్లలకు,పెద్దలకు వ్యాదులు కూడ సోకే అవకాశం ఉందని వాపోయారు.వర్షాకాలం వచ్చిందంటే దాదాపు రెండు కిలోమీటర్లు వాసన ప్రభలుతుందని అన్నారు.కావున డంపింగ్ యార్డు తక్షణమే ఇక్కడ నుండి జానావాసాలు లేని ప్రాంతానికి తరలించాలని కోరారు.వెంకటరమణ హిల్స్ కాలనీ అధ్యక్షులు,ప్రదాన కార్యదర్శి,కాలనీ మహిళలు, వనజ,లావణ్య,లత,స్రవంతి,హర్షిని తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే




కాప్రా, ప్రజాస్ఫూర్తి : జిహెచ్ఎంసి కార్యాలయంలో జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలి ని మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన అన్ని డివిజన్లలో సీసీ రోడ్డు, జిమ్, కమ్యూనిటీ హాల్ , స్మశాన వాటిక, వివిధ సమస్యల గురించి చర్చించడం జరిగింది.వెంటనే కమిషనర్ అమ్రపాలి పెండింగ్ లో వున్న పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు, ప్రవీణ్ ముదిరాజ్, నవీన్ గౌడ్, మహేష్ గౌడ్, జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగునికి ఆర్థిక సహాయం అందజేత




కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : ప్రేరణ ఫౌండేషన్ పేద విద్యార్థులు, మహిళలు, వికలాంగులకు చేయూత నిచ్చేందుకు నిత్యం కృషి చేస్తుందని ప్రేరణ ఫౌండర్ శరత్ సుదర్శి అన్నారు. ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహృదయా ఫౌండేషన్(యుఎస్ఎ) సహకారంతో రాజీవ్ గృహకల్పలో 34వ బ్లాకులో నివాసముండే ఎం.శ్రీకాంత్ అనే వికలాంగునికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ప్రేరణ ఫౌండర్ శరత్ సుదర్శి మాట్లాడుతూ శ్రీకాంత్ కు ఆర్థిక సహకారం అందించిన సహృదయ ఫౌండేషన్ ఫౌండర్ బిందు తాడివాకా (యుఎస్ఎ) కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్, ఉపాధ్యక్షులు పసుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలకు ఆహ్వానం



ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ, స్ఫూర్తి ఉమెన్స్ కమిటీ వారు బతుకమ్మ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథులుగా రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఉమెన్స్ కమిటీ మహిళలు, పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్లను నివారించేలా చర్యలు తీసుకోవాలి

**పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) :ప్లాస్టిక్ కవర్లను నివారించేలా చర్యలు తీసుకోవాలని పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ సోమవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ ముదిరాజు మాట్లాడుతూ హోటల్స్, ఫంక్షన్ హాల్స్, ఆలయాలు, క్యాటరింగ్ సెంటర్లు, రైతు బజారులలో నాణ్యత లేని ప్లాస్టిక్ కవర్లు వాడుతున్నారని, వాటిని నివారించాలన్నారు. అన్ని సర్కిల్లో దేవస్థానాలు మొదలుకొని హోటల్స్ లో కూడా ప్లాస్టిక్ కవర్లు వాడుతున్నారని పలు మార్లు డిప్యూటీ కమిషనర్లకు వినతి పత్రాలు అందించామని ఎటువంటి చలనం లేదన్నారు. సంబంధిత అధికారులకు ఆదేశించి నోటీసులు ఇవ్వాలని, లేని పక్షంలో అక్టోబర్ చివరి వారంలో ఏదైనా దేవస్థానం వద్ద గాని ఫంక్షన్ హాల్ వద్ద గాని నిరసన దీక్ష చేపడతామని తెలియజేశారు. అనంతరం సర్కిల్ ఉప కమిషనర్లను కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పందిరి యాదిగిరి , మరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో రాజాపేటలో భజన

రాజపేట, (ప్రజాస్ఫూర్తి) : మర్కుకు శ్రీ భావానంద స్వామి వారి ఆశ్రమం ఆధ్వర్యంలో సోమవారం రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గీతా జయంతి ఉత్సవాలు జరిపిన ఏకైక మందిరం, కోరిన కోర్కెలు తీర్చే అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శివరామకృష్ణ భజన మండలి వారిచే సోమవారం రాత్రి భజన శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహిక నామస్మరణ ఉత్సాహంగా సాగింది. సామూహికంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. గంట సేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో బల్ల దామోదర్, బుడమ సత్యనారాయణ,బిర్రు శ్రీను, నంగునూరు రాజు, నాల్ల శేఖర్, కునూరు భిక్షపతి, సాయికిరణ్,సోమసాని చంద్రం, రేపాక భాగ్యలక్ష్మి, బిర్రు భాగ్యలక్ష్మి, చామకూర అరుణ, అమృత, శ్రీవాణి మణెమ్మ, , మెరుగు ఆనందం, భద్రయ్య, కౌశిక్, భూమిక, కనిష్క భోగ లత, ఎక్కల దేవి సోమరాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం యూనియన్ అనేక పోరాటాలు చేసింది : టీయుడబ్ల్యూజే(ఐజెయు)

* **రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి జర్నలిస్టు ఇండ్ల స్థలాల దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం**

రంగారెడ్డి జిల్లా, (ప్రజాస్ఫూర్తి) : జర్నలిస్టుల సంక్షేమం కోసం గత పది సంవత్సరాలుగా యూనియన్ అనేక పోరాటాలు చేసిందని రాష్ట్ర కార్యదర్శి , రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో సోమవారం టియుడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జర్నలిస్టు ఇంటి స్థలాల దరఖాస్తు పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఇండ్ల స్థలాల కోసం చేపడుతున్నటువంటి విలేకరుల వివరాల సేకరణ అనంతరం నియోజకవర్గాల వారీగా లిస్టులను తయారుచేసి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్



రెడ్డికి అందజేస్తామని స్పష్టం చేశారు. ఆయన నుంచి ప్రభుత్వానికి నివేదిక అందజేసేందుకు రాష్ట్ర యూనియన్ నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమమమే ధ్యేయంగా టీయుడబ్ల్యూజే(ఐ జెయు) పని చేస్తుందని పేర్కొన్నారు. సంఘాల కతీతంగా నియోజకవర్గంలో పనిచేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల వివరాలను సేకరించాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు అసలు ఎవరు కొసరు ఎవరు అనేది తేల్చాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే అర్హులైన జర్నలిస్టులను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి స్థలాలతో పాటు ఆరోగ్య భీమా కల్పన తదితర అంశాలపై పెద్ద ఎత్తున కసరత్తు జరుగుతుందని అన్నారు .త్వరలో జిల్లా కేంద్రంగా రాష్ట్ర స్థాయి పాత్రికేయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి మన సమస్యలు పరిష్కరించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. ఆత్మీయ సమ్మేళనం విజయ వంతం చేయవలసిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా టియుడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షుడు కటకం సుభాష్జి, కోశాధికారి సంరెడ్డి శశి పాల్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, సోలిపురం రజనీకాంత్ రెడ్డి, వర్దెల్లి దశరథ, రచ్చ శేఖర్, శ్యాం ప్రసాద్, జంగయ్య, చెప్పల శ్రీనివాస్, మేకల రవీందర్ రెడ్డి, చెరుకు వెంకట్ స్వామి గౌడ్, మధు, రమేష్, శ్రీనివాసరావు, రాజు, మహేష్, మట్ట అశోక్ గౌడ్, రాజేంద్ర నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, సూర్య నారాయణ, ప్రేమ్ ,చందు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# యజమానుల లాభాలే తప్ప కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేశారు

* **సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలు కాని లక్ష్మణ్**

కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : యజమానుల లాభాలే తప్ప కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసారని సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలు కాని లక్ష్మణ్ అన్నారు. బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక చట్టాలు అమలు చేయాలని, కనీస వేతనం 26000 ఇవ్వాలని సోమవారం జరిగే చలో లేబర్ ఆఫీస్ కార్యక్రమంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ దగ్గర నుండి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికుల పేరుతోటి ఎలాంటి కార్మిక చట్టాలు అమలు చేయకుండా 12 గంటల నుంచి 16 గంటల వరకు పని దోపిడి చేస్తున్నారన్నారు. ఈఎస్ఐ,పిఎఫ్ బోనస్ లాంటి సౌకర్యాలు కల్పించడం లేదని ఎవరైనా కార్మికులు పని గంటల గురించి మాట్లాడితే అదే రోజు కార్మికుల్ని ఉద్యోగంలో నుంచి తొలగిస్తున్నారని సంవత్సరాలు పనిచేసిన పర్మినెంట్ అనే పదాన్నే యాజమాన్యాలు మరిచిపోయారన్నారు. విధి నిర్వహణలో ఏదైనా ప్రమాదం జరిగితే యాజమాన్యాల దయాదాక్షినియాలపై ఆధారపడవలసి వస్తుందన్నారు. వైద్యం ఖర్చులు కూడా సరిగా ఇవ్వడం లేదని ప్రధానంగా ఫార్మా కంపెనీలలో సీనియర్ కార్మికులను ఏదో ఒక సాకు తోటి తొలగిస్తున్నారని కార్మికుల ఉద్యోగాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. 2014 బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదాని అంబానీ పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం కార్మిక చట్టాల్లో మార్పు చేసి 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కనీస వేతనానికి గ్యారెంటీ లేకుండా చేసి ఎనిమిది గంటల కు బదులు 12 గంటల పని ని ప్రవేశపెట్టి యజమానులకు అనుకూలంగా కార్మికుల హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. కార్మికులకు 8 గంటల ను అమలు చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్ సౌకర్యం కల్పించాలని జరిగే చలో లేబర్ ఆఫీస్ కార్యక్రమాన్ని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల ఉపాధ్యక్షులు అంజయ్య, కే .శ్రీను మల్లారెడ్డి, బాషా తాయన్న ఆంజనేయులు కరుణాకర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు



# నిరుపేద ముస్లిం మహిళల కుట్టు మిషన్లను తక్షణమే పంపిణీ చేయాలి

* **సేవ్ కొత్తగూడెం- సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిరుపేద ముస్లిం మహిళల కుట్టు మిషన్లను తక్షణమే పంపిణీ చేయాలని సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట లబ్ధిదారులతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఎవరి కుట్టు మిషన్ వారికి తక్షణమే ఇచ్చేయాలని నినాదాలు చేశారు. 8 నెలలు గడిచిపోతున్నప్పటికీ ఎందుకు ఇవ్వడంలేదని పెద్ద ఎత్తున నినదించారు,తక్షణమే పంపిణీ చేయకపోతే కుట్టు మిషన్లు నిల్వ ఉన్న కార్యాలయాల ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు,కొత్తగూడెం, అశ్వరావుపేట,ఇల్లెందు ,భద్రాచలం, ఎమ్మెల్యేలు స్పందించాలని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ డిమాండ్ చేశారు. నిరుపేదలకు తక్షణమే పంపిణీ చేయాలని లేకపోతే నిల్వ ఉంచిన కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ హెచ్చరించారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుపేదలుగా గుర్తించి కుట్టుమిషన్లు మంజూరు చేసిన ఈ ప్రభుత్వము , ప్రభుత్వ అధికారులు ఎందుకు పంపిణీకి ముందుకు రావడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక మైనార్టీ సంఘాలు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలియజేసినప్పటికీ కూడా స్పందించకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారుల పేర్లు మార్చాలని ఆలోచన చేస్తూ నిరుపేదలకు నిరుపేదలకు మధ్య గొడవలు పెట్టించే ఆలోచన కూడా విరమించుకోవాలని ఆయన తెలిపారు. కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లందు, అశ్వరావుపేట ఎమ్మెల్యేలు సైతం ఈ విషయంపై తక్షణమే స్పందించాలని పంపిణీ కోసం చొరవ చూపాలని ఆయన కోరారు అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ప్రజావాణిలో సమర్పించి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు మహమూద్, రిజ్వానా, నసీమా, జిలాని, వేణు మహేష్, పర్వీన్, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

# కమలమ్మ పార్థీవ దేహానికి నివాళులర్పించి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, ప్రజాస్ఫూర్తి :హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మాతృమూర్తి బొంతు కమలమ్మ మృతి చెందడంతో చర్లపల్లి లోని వారి నివాసానికి వెళ్లి కమలమ్మ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మల్లాపూర్ దేవేందర్ రెడ్డి, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్,సాయి జెన్ శేఖర్,గంధం నాగేశ్వర్, రేగళ్ల సతీష్ రెడ్డి, బైరి నవీన్ గౌడ్, కాసం మహిపాల్, జంపాల్ రెడ్డి, శివ గౌడ్, చక్రపాణి గౌడ్,రాజేశ్వర్ రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకుల సిబ్బంది వేతనాలు విడదల చేయాలి

**-మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం : మైనారిటీ గురుకులాల్లో పని చేస్తున్న బోధన, బోధనేతర ఉద్యోగుల జీతాలను వెంటనే విడుదల చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 203 మైనారిటీ గురుకుల పాఠశాలలతో పాటు 203 మైనారిటీ గురుకుల కళాశాలలలో సుమారు 4000 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరికి గత రెండు నెలల నుండి జీతాలు విడుదల చేయలేదని దీని కారణంగా ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, దసరా పండుగ సమీపిస్తున్నందున మైనారిటీ గురుకుల సిబ్బంది జీతాలను విడుదల చేయ్యాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయాన్ని మైనారిటీ గురుకుల కార్యదర్శితో పాటు ముఖ్యమంత్రికి లేఖ రాయటం జరిగిందని అన్నారు.

# రఘునాథపురంలో పోషణ మహా మీటింగ్



రాజాపేట, (ప్రజాస్ఫూర్తి) : పోషణ మాసం సందర్భంగా భొందుగుల సెక్టార్ పరిధిలో రఘునాథ్ పురంలో సోమవారం పోషణ్ మహా మీటింగ్ ని ఏర్పాటు చేసారు. గర్భిణీ బాలంతలకు చిరుధాన్యాలు పౌష్టికాహారము అంగన్ వాడి లో ఇచ్చే ఒక పూట సంపూర్ణ భోజనం బరువు తక్కువ ఉన్న పిల్లల తల్లిదండ్రులకు తీసుకునే ఆహారంపై అవగాహన కార్యక్రమం తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు ఆహార పదార్థాలు తయారు చేసే విధానం కిషోర్ బాలికల ఎదుగుదల హ్యాండ్ వాష్ పై అవగాహన ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ అండాల్, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ పెంటపర్తి మాధవరెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ ఉపేందర్ రెడ్డి, బల్ల దామోదర్, మహేందర్ రెడ్డి , స్కూల్ టీచర్స్, అంగన్వాడీ టీచర్స్ రజిత, ధోతి మహాలక్ష్మి, సుజాత , సెక్టార్ టీచర్స్, గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు , ఆశలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాప్రాలో పౌర హక్కులపై అవగాహన




కాప్రా, ప్రజాస్ఫూర్తి : పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని కాప్రా గాంధీనగర్ కమ్యూనిటీ హాల్ లో బస్తీ వాసులకు పౌర హక్కుల అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాప్రా మండల డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ రావ్, కుషాయిగూడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకన్న లు పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాప్రా మండల డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ రావ్ మాట్లాడుతూ పౌరహక్కుల చట్టం పై ఇప్పటికీ పౌరులకు అవగాహన లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఊరిలో వాడలో పౌరులకు అవగాహన కల్పించుటకు మండల తహశీల్ దార్,పోలీస్ డిపార్ట్మెంట్ ద్వారా అవగాహన కార్రక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. పౌరుల పరీరక్షణ కొరకు అస్పృశ్యతను ఎప్పుడో భారత ప్రభుత్వం నిర్మూలించినదని, సమాజంలో ఎవరన్నా తమతమ ప్రాంతంలోకాని విద్య,ఉపాధి కార్యకలాపాల్లో చేతలతో చూపుతో లేదా వ్రాతపూర్వకంగా కానీ అస్పృశ్యతా భావంతో పౌరుల విధులకు అసౌకర్యాన్ని కలిగించిన యెడల చట్టం రీత్యా అట్రాసిటీ శిక్షార్హులు అని,ఎవరైనా రెండు గ్లాసుల పద్ధతిని ప్రోత్సహిస్తే కులపరమైన, బాల్యవివాహాలు వంటి చట్ట విరుద్ధ కార్యక్రమాలు కలిగి ప్రవర్తిస్తే తమదృష్టికి తీసుకురావాలని తెలిపారు. కుషాయిగూడ సబ్ ఇన్స్పెక్టర్ వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పౌరుల రక్షణకు పనిచేస్తుందని, పౌరులు ప్రత్యేకంగా మహిళలు, యువత తమకు ఎలాంటి అసౌకర్యం కలిగించే సంఘటన ఎదురైనా వెంటనే పోలీస్ వ్యవస్థకు సమాచారం అందించాలని తెలిపారు. యువత తమ కెరీర్ పై దృష్టి కలిగిఉండాలని, మాదకద్రవ్యాలు,అసాంఘిక కార్యకలాపాలు వంటి తమదృష్టికి వొస్తే తమకు తెలిపాలని,సిసి కెమెరాల ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధీనగర్ వాసులు మాజీ కౌన్సిలర్ యమ్ బాలమ్మ ,గాంధీనగర్ మహిళలు జి మణెమ్మ ,అంజలి,జి ధనలక్ష్మి , శ్వేతా,జిహెచ్ఎంసి ఎస్ యఫ్ ఏ మంజుల , గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రెటరీ జి కృష్ణ , సభ్యులు నర్సింగ రావ్,యమ్ ముత్యాలు, గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జి సత్యనారాయణ,జి బాలయ్య,రామ్ చందర్, టి సిద్దు,జి హరి,డి ధన్ రాజ్ , జె గౌతమ్,చింటూ, తదితరులు పాల్గొన్నారు.

## కాంచీపురంలోని శివపార్వతుల విగహాలపె తెలుగు శాసనం



చెన్నై, సెప్టెంబరు 30 : కాంచీపురంలో ఉన్న ఏకాంబరేశ్వర ఆలయంలోని శివపార్వతుల విగ్రహాలపై తెలుగుశాసనం బయటపడింది. శివపార్వతులు, స్కంధ విగ్రహాల పీఠంపై ఈ శాసనం లిఖించి ఉంది. ఇది 18వ శతాబ్దానికి చెందినదని పురావస్తు శాఖాధికారులు గుర్తించారు. ప్రస్తుతం ఈ విగ్రహాలు అమెరికాలోని ఆసియన్ ఆర్ట్ మ్యూజియంలో భద్రపరిచారు. తొండమండల ప్రాంతానికి చెందిన వెల్లకొండమనాయని కుమారుడు, రాఘవనాయని ముదుమన్నరప్ప నాయని మనవడైన వెంకట్రామ నాయని ఏకాంబరేశ్వర ఆలయానికి 11 విగ్రహాలు బహూకరించినట్లు శాసనం పేర్కొంటోంది.




# చితికిన చిన్నారి జీవితం

* మృత్యుశకటమైన పాఠశాల బస్సు
* పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం... డ్రైవర్ అజాగ్రత్త
* స్కూల్ బస్సు రివర్స్ తీస్తుండగా ఢీకొని చిన్నారి మృతి
* నుజ్జునుజ్జయిన చిన్నారి తల
* పెద్దఎత్తున కుటుంబ సభ్యుల ఆందోళన
* పాఠశాల సీజ్ చేస్తున్నట్లు ప్రకటించిన డి ఈ ఓ

విధి ఆ తల్లిదండ్రులతో ఆటాడుకుంది... 20 ఏళ్ల తమ దాంపత్య జీవితంలో పిల్లలు లేరన్న లోటును... ఇప్పుడిప్పుడే మైమరచిపోయి... దత్తత తీసుకున్న చిన్నారితో వారి పేగు బంధాన్ని ముడి వేసుకున్నారు... కానీ వారి సంతోషాన్ని చూసి ఏ దేవుడో ఓర్వలేనట్టున్నాడు... పాఠశాల బస్సు రూపంలో ఆ చిన్నారిని మృత్యువు కబలిచివేసింది. పట్టుమని నాలుగేళ్లు కూడా నిండని ఆ చిన్నారికి అప్పుడే నిండు నూరేళ్లు నిండాయి. బడికి పోయి మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థాయిలో ఎదుగుతుందనుకున్న ఆ ముక్కుపచ్చలారని విద్యార్థిని ఆ పాఠశాల ఆవరణలోనే మిగత జీవిగా పడి ఉండడం చూసి ఆ తల్లిదండ్రులు తట్టుకోలేక పోయారు. వారి రోదనలు అరణ్య వేదనలుగా మారాయి..






(ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్)

నిత్యం పాఠశాలకు తీసుకు వెళ్లే బస్సే ఆ చిన్నారి పాలిట శాపమైంది...మృత్యుశకటమై కబలించింది. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం, డ్రైవర్ అజాగ్రత్త తో పసి పాపా ప్రాణాలు గాల్లో కలిసి పోయాయి. పాఠశాల ఆవరణలో అప్పుడే దిగిన బస్సే తన పాలిట యామపాశమైంది. బస్సు టైర్ చిన్నారి తలపైకి ఎక్కిపోవడంతో తల భాగం నిజ్జయి అక్కడికక్కడే మృతి చెందిన హృదయ విదారకారమైన సంఘటన ముస్తాబాద్ లో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ముస్తాబాద్ మండలం లోని నామాపూర్ గ్రామానికి చెందిన సల్కం భూమయ్య వెంకట లక్ష్మి దంపతులకు 20 ఏళ్ళ క్రితం వివాహమైంది. వీరికి పిల్లలు లేకపోవడం తో నాలుగేళ్ళ క్రితం ఓ పాపను దత్తత తీసుకున్నారు. పిల్లల విలువ తెలిసిన ఆ దంపతులు సల్కం మనోజ్ఞ (4 సంవత్సరాలు ) ను అల్లారు ముద్దుగా పెంచుకుంటున్నారు. ప్రస్తుతం ముస్తాబాద్ లోని మహర్షి పబ్లిక్ స్కూల్లో యూకేజీ చదువుతుంది. రోజు మాదిరిగానే సోమవారం కూడా పాఠశాలకు చెందిన బస్సులో పాఠశాలకు వెళ్లింది. విద్యార్థులను తరలించే బస్సులో కేవలం డ్రైవర్ మాత్రమే ఉన్నాడు. బస్సులో డ్రైవర్ తో పాటు ఆయమ్మ కూడా ఉండాలన్న నిబంధనలు ఉన్నాయి. విద్యార్థులను పాఠశాలకు చేర్చిన అనంతరం పిల్లలందరూ బస్సులో నుంచి కిందకు దించాడు. ఆపై బస్సును పార్కింగ్ చేసేందుకు రివర్స్ తీస్తున్న క్రమంలో అప్పటికి బస్సు వెనుక భాగంలో మనోజ్ఞ నిల్చొనే ఉంది. ఇది గమనించని డ్రైవర్ రివర్స్ తీయడం తో బస్సు చిన్నారిని ఢీకొట్టింది. అంతేకాకుండా బస్సు వెనుక టైరు చిన్నారి తలపై నుంచి వెళ్లడంతో తల పూర్తిగా నుజ్జునుజ్జయి అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు అక్కడికి చేరుకొని విగత జీవిగా పడి ఉన్న చిన్నారిని చూసి విలపించారు. దంపతులకు పిల్లలు లేకపోవడంతో మనోజ్ఞ ను పెంచుకుంటున్నారని తెలియడం తో అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరి కంట కన్నీరు పెట్టారు.

**పాఠశాల ఎదుట ఆందోళన**

పాఠశాల బస్సు ఢీ కొని విద్యార్థిని మృతి చెందిందని తెలియడం తో కుటుంబ సభ్యుల తో పాటు విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఘటన స్థలానికి పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం తో చిన్నారిని మృతి చెందిందని ఆరోపించారు. బస్సులో డ్రైవర్ తో పాటు ఆయమ్మ, క్లినర్ ఎందుకు లేరని నిలదిశారు.ఈ క్రమంలో పాఠశాల ఆవరణలో పూర్తిగా ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది.పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి జిల్లా ఏ ఎస్పీ శేషాద్రి రెడ్డి, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సర్వర్, సీఐ మొగిలి, ఆర్ డి ఓ ఎల్ రమేష్, డిఇఓ రమేష్ కుమార్, ఎస్సై గణేష్ లు సంఘటన స్థలానికి చేరుకున్నారు. సంఘటన స్థలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్త్ ఏర్పాటు చేశారు. జిల్లా విద్యా శాఖ అధికారి రమేష్ కుమార్ స్పందించి మహర్షి పాఠశాలను వెంటనే సీజ్ చేశారు. అదేవిధంగా స్కూల్ బస్సును కూడా సీజ్ చేసినట్లు మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు. అయితే బంధువుల ఆందోళనతో పరిహారం ఇచ్చేందుకు పాఠశాల యాజమాన్యం ఒప్పుకోవడం తో ఆందోళన విరమించారు.







## ఆసుపత్రిలో అడ్మిట్ అయిన సూపర్ స్టార్ రజనీకాంత్



సూపర్ స్టార్ రజనీకాంత్ సోమవారం రాత్రి చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చేరారు. కడుపునొప్పి రావడంతో ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో చేరడానికి ముందు, రజనీకాంత్ ఇటీవల తన రాబోయే చిత్రం వేట్టయాన్ ఆడియో లాంచ్‌లో కనిపించారు. ఆడియో ఆవిష్కరణ కార్యక్రమంలో రజనీకాంత్ కొన్ని డ్యాన్స్‌లు కూడా చేశారు.

సూపర్ స్టార్ రజనీకాంత్ ఆరోగ్యం సోమవారం రాత్రి క్షీణించింది. ఆయనను చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చేర్చారు. కడుపునొప్పి రావడంతో ఆస్పత్రిలో చేర్పించారు. 73 ఏళ్ల నటుడి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సాయి సతీష్ బృందం నటుడిని పరీక్షిస్తున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఆసుపత్రిలో చేరడానికి ముందు, రజనీకాంత్ ఇటీవల తన రాబోయే చిత్రం వేట్టయాన్ ఆడియో లాంచ్‌లో కనిపించారు. అక్టోబరు 10న థియేటర్లలో విడుదల కానున్న వేట్టయాన్ ఆడియో వేడుకలో రజనీకాంత్ కొన్ని డ్యాన్స్‌లు కూడా చేశారు. వేట్టైయాన్ రజనీకాంత్ 170వ సినిమా. రజనీకాంత్, అమితాబ్ బచ్చన్‌ల 'వెట్టయన్' ట్రైలర్ రేపు అంటే అక్టోబర్ 2 న విడుదల కాబోతోంది. ఈ చిత్రం అక్టోబర్ 10, 2024న థియేటర్లలోకి రానుంది. చిత్ర నిర్మాతలు ఇటీవల రజనీకాంత్ కొత్త పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. ఇందులో రజనీకాంత్ చాలా స్టైలిష్ లుక్‌లో గాజులు ధరించి కనిపిస్తారు. 'వెట్టయన్' చిత్రం పోస్టర్‌తో పాటు లక్ష్యం నిర్దేశించబడింది. ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్ పాత్ర ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌కు వ్యతిరేకంగా ఉండగా, రజనీకాంత్ ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ పాత్రలో కనిపించనున్నారు. ఈ క్లాష్‌ని, ఇద్దరు లెజెండ్స్ పవర్ ఫుల్ యాక్టింగ్‌ని మరోసారి చూసే అవకాశం ఉంటుంది.

## మియాపూర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి దారుణ హత్య

మియాపూర్ : మియాపూర్‌లో ఓ వివాహితను పదునైన ఆయుధంతో ఆమె ఇంట్లోనే హత్య చేసిన ఘటన సంచలనం సృష్టించింది. ఏసీపీ నరసింహారావు, సీఐ దుర్గారామలింగ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం...

దీప్తిశ్రీనగర్ సీబీఆర్ ఎస్టేట్ 3ఏ బ్లాక్‌లో ఉండే ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయురాలు నమ్రుత కుమార్తె బండి స్పందన (29) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఇంటర్ చదువుతున్న సమయంలోనే అదే కాలనీకి చెందిన వినయ్‌కుమార్‌ను ప్రేమించింది. 2022 ఆగస్టులో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. భర్త ఓ ప్రైవేట్ కంపెనీలో అకౌంటెంట్. 2023లో భర్త తనను వేధిస్తున్నాడంటూ మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అతనిపై కేసు నమోదైంది. విడాకుల కేసు కోర్టులో ఉంది.

**విచక్షణారహితంగా పొడిచి...**

సోమవారం తల్లి తాను పనిచేస్తున్న పాఠశాలలో విధులకు వెళ్లగా స్పందన ఇంట్లో ఉంది. మధ్యాహ్నం సమీపంలో నివాసం ఉంటే సోదరి వచ్చి ఇంటి తలుపు తట్టినా తీయకపోవడంతో వెళ్లిపోయింది. సాయంత్రం పాఠశాల నుంచి తిరిగి వచ్చిన తల్లి కాలింగ్ బెల్ నొక్కినా, కుమార్తె సెల్‌ఫోన్‌కు కాల్ చేసినా స్పందించకపోవడంతో స్థానికుల సాయంతో తలుపు బద్దలు కొట్టి చూడగా అప్పటికే హత్యకు గురై ఉంది. పదునైన ఆయుధంతో విచక్షణారహితంగా పొడిచినట్లు కనిపిస్తున్నా.. అక్కడ ఎటువంటి ఆయుధం లభించలేదని పోలీసులు తెలిపారు. నిందితులు తెలిసినవారా అనే కోణంలో విచారిస్తున్నామని ఏసీపీ తెలిపారు. అపార్ట్‌మెంట్‌తోపాటు పరిసర ప్రాంతాల్లోని సీసీ ఫుటేజీని సేకరిస్తున్నామన్నారు.



స్పందన

## హైడ్రాతో నష్టపోయిన పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**మంత్రి సురేఖకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలి**

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

తిమ్మాపూర్, మానకొండూర్, సెప్టెంబరు 30: హైడ్రాతో నష్టపోయిన పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని పంచాయితీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క భరోసా ఇచ్చారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్‌లో సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని చెరువులు, కుంటలతోపాటు మూసీ నదీ పరివాహక ప్రాంతాన్ని వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు ఆక్రమించుకొని, అక్రమ కట్టడాలను నిర్మించారని ఆరోపించారు. ఇబ్బందులు భవిష్యత్తులో లేకుండా చేసేందుకు అక్రమ కట్టడాలను హైడ్రాతో కూల్చి వేయిస్తున్నారని, అంతే తప్ప పేదలకు నష్టం చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఎంత మాత్రం లేదని పేర్కొన్నారు. ఒకవేళ పేదలకు నిజంగా అన్యాయం జరిగితే ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. అక్రమ నిర్మాణాలను తొలగిస్తే అక్రమార్కులకు మద్దతు తెలుపుతూ మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. మరోవైపు తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్‌లో సీతక్క మాట్లాడుతూ.. మంత్రి కొండా సురేఖను ట్రోల్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ వారు సోషల్ మీడియాలో అసభ్యంగా పోస్టులు పెట్టారని, అందుకు ఆ పార్టీ వారు సురేఖకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్ సూచీలు..

**రూ.3.5 లక్షల కోట్లు ఆవిరి**




**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం, విదేశీ మదుపర్లు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం వంటి కారణాలతో సూచీలు భారీగా పతనమయ్యాయి. ముఖ్యంగా రిలయన్స్, ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ బ్యాంక్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేశాయి. సెన్సెక్స్ 1200 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 26 వేల మార్కును కోల్పోయి 25,800 స్థాయికి చేరింది. మదుపర్ల సంపద దాదాపు రూ.3.5 లక్షల కోట్లు ఆవిరైంది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.474.4 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 85,208.76 పాయింట్ల (క్రితం ముగింపు 85,571.85) వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 84,257.14 పాయింట్ల వద్ద కనిష్ఠానికి చేరిన సూచీ.. చివరికి 1272.07 పాయింట్ల నష్టంతో 84,299.78 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 368 పాయింట్లు నష్టపోయి 25,810.85 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 10 పైసలు క్షీణించి 83.80కి చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎన్టీపీసీ, టాటా స్టీల్, టైటాన్, ఏషియన్ పెయింట్స్ షేర్లు మాత్రమే లాభపడ్డాయి. రిలయన్స్, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.64 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2669 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**కారణాలు ఇవే..**

వృద్ధికి ఊతం ఇచ్చేలా చైనా ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కొన్ని చర్యలు విదేశీ మదుపర్లు అటుగా దృష్టి సారించినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే షాంఘై, హాంకాంగ్ మార్కెట్లు సోమవారం రాణించాయి. ఇది మన మార్కెట్లకు నెగిటివ్‌గా మారింది.

పశ్చిమాసియాలో నెలకొన్న భౌగోళిక ఉద్రిక్త పరిస్థితులు కూడా మదుపర్లను కలవరపాటుకు గురిచేస్తున్నాయి. లెబనాన్‌పై ఇజ్రాయెల్ విరుచుకుపడుతుండడం ఇందుకు కారణం. ఫెడ్ వడ్డీ రేట్ల కోత ప్రకటన తర్వాత దూసుకెళ్లిన మార్కెట్లకు గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం కూడా మరో కారణంగా మార్కెట్ అనలిస్టులు చెబుతున్నారు.

## ఐఫోన్ ప్లాంట్‌లో ఉత్పత్తి నిలిపివేత..

**ఎగుమతులపై ఎఫెక్ట్ ఉంటుందా?**



**చెన్నై:** ఇటీవల జరిగిన భారీ అగ్ని ప్రమాదం నేపథ్యంలో ఐఫోన్ 15, ఐఫోన్ 16 కేస్‌ల ఉత్పత్తిని తమిళనాడులోని టాటా ఎలక్ట్రానిక్స్ నిలిపివేసింది. అయితే, రాబోయే మూడు నెలల వరకు తగినంత స్టాక్ అందుబాటులో ఉండటంతో ఎగుమతులపై ఎలాంటి ప్రభావం ఉండదని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. తమిళనాడు హోసూర్‌లోని టాటా ఎలక్ట్రానిక్స్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ పరిశ్రమ రసాయన గోదాంలో శనివారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం జరగడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగిన విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో యాపిల్, టాటా ఎలక్ట్రానిక్స్ అధికారులు సమావేశమై తాజా పరిస్థితిపై సమీక్షించారు. ఐఫోన్ కేస్‌ల ఉత్పత్తిని పునఃప్రారంభించే విషయంలో టాటా ఎలక్ట్రానిక్స్ ఎలాంటి టైమ్‌లైన్ ఇవ్వలేదని తెలుస్తోంది. దీంతో ఎప్పుడు ఉత్పత్తి ప్రారంభిస్తుందనే విషయంలో క్లారిటీ లేదు. మరోవైపు, అక్టోబర్ మొదటి వారం పూర్తయ్యేలోగా ఉత్పత్తిని పునఃప్రారంభించే అవకాశాలు ఉన్నాయని కూడా వినబడుతోంది. ఈ కంపెనీలో సంస్థ ఐఫోన్లలో వాడే వివిధ ఉపకరణాలను ఉత్పత్తి చేస్తోంది. ఇక్కడ సుమారు 4,500 మంది ఉద్యోగులు పనిచేస్తున్న విషయం తెలిసిందే.

## చిన్న మొత్తాలపై పాత వడ్డీ రేట్లే..

**యథాతథంగా కొనసాగించిన కేంద్రం**




**న్యూఢిల్లీ:** చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వడ్డీ రేట్లను కేంద్రం మరోసారి యథాతథంగా ఉంచింది. అక్టోబర్ - డిసెంబర్ త్రైమాసికానికి పాత వడ్డీ రేట్లే కొనసాగనున్నాయి. పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ వంటి పథకాలపై వడ్డీ రేట్లను సవరించకపోవడం వరుసగా ఇది మూడోసారి. జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో కొనసాగిన వడ్డీ రేట్లే మూడో త్రైమాసికంలోనూ కొనసాగుతాయని ఆర్థిక మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. నోటిఫికేషన్ ప్రకారం.. సుకన్య సమృద్ధి యోజన పథకంపై ఎప్పటిలానే 8.2 శాతం వడ్డీ లభించనుంది. మూడేళ్ల టర్మ్ డిపాజిట్‌పై 7.1 శాతం వడ్డీ లభిస్తుంది. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పథకానికి 7.1 శాతం, పోస్టాఫీస్ సేవింగ్స్ స్కీమ్‌పై 4 శాతం వడ్డీ లభిస్తుంది. కిసాన్ వికాస్ పత్ర పథకంపై 7.5 శాతం లభిస్తుంది. 115 నెలల్లో గడువు తీరుతుంది. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్‌పై 7.7 శాతం, మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ 7.4 శాతం చొప్పున వడ్డీ లభిస్తుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.

## 66 శాతం పెరిగిన క్రెడ్ ఆదాయం..

**నష్టాలూ తగ్గుముఖం**

**న్యూఢిల్లీ:** క్రెడిట్ కార్డు బిల్లు పేమెంట్స్ యాప్ క్రెడ్ ఆదాయం భారీగా పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.2473 కోట్ల ఆదాయం నమోదు చేసింది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే 66 శాతం వృద్ధి నమోదైంది. మానటైజ్డ్ సభ్యులు పెరగడం, యూజర్‌ను చేర్చుకునే ఖర్చు తగ్గడం ఇందుకు కారణం. అంతేకాదు నిర్వహణ నష్టాలు సైతం రూ.1024 కోట్లతో పోలిస్తే రూ.609 కోట్లకు తగ్గినట్లు కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. గతేడాదితో పోలిస్తే మానటైజ్డ్ మెంబర్ల సంఖ్య 58 శాతం మేర పెరిగిందని సంస్థ వ్యవస్థాపకుడు కునాల్ షా పేర్కొన్నారు. యూజర్‌ను చేర్చుకునే ఖర్చు సైతం 40 శాతం మేర తగ్గిందని తెలిపారు. తమ ప్లాట్‌ఫామ్ వినియోగించే చేసే పేమెంట్ల విలువ కూడా 55 శాతం మేర పెరిగిందని, ఒక్క ఏడాది రూ.6.87 లక్షల కోట్ల విలువైన చెల్లింపులు జరిగాయని చెప్పారు. క్రెడిట్ కార్డు బిల్లు చెల్లింపులతో పాటు యూపీఐ చెల్లింపులు, క్రెడ్ పే ద్వారా చేసే ఆన్‌లైన్ చెల్లింపుల సదుపాయం వల్ల మొత్తం చెల్లింపుల సంఖ్య 254 శాతం పెరిగిందని కునాల్ చెప్పారు. వెహికల్ మేనేజ్‌మెంట్ ఫీచర్‌తో గతేడాది తీసుకొచ్చిన 'క్రెడ్ గ్యారేజ్'ను 6.5 మిలియన్ వాహనదారులు వినియోగిస్తున్నారని తెలిపారు. క్రెడ్ నుంచి త్వరలో మరిన్ని కొత్త ఉత్పత్తులు కూడా రాబోతున్నాయని పేర్కొన్నారు.

# బజ్‌బాల్‌ను తలదన్నే విధ్వంసం..



కాన్పూర్‌లో రికార్డుల హోరు

**కాన్పూర్:** అయ్యో.. రెండు రోజులు అసలు బంతే పడలేదు? రెండో టెస్టు డ్రా అవుతుందిపో! అనే బాధలో ఉన్న అభిమానులకు భారత జట్టు అసలైన క్రికెట్ మజాను చూపింది. ఇంత దూకుడుగా ఆడుతున్నది భారత జట్టేనా? అని అందరికీ ఆశ్చర్యం కలిగేలా సాగింది తొలి ఇన్నింగ్స్. కాన్పూర్‌లో ఇంగ్లండ్ బజ్‌బాల్‌ను తలదన్నే విధ్వంసంతో మ్యాచ్‌పై పట్టు బిగించింది. ఫలితం తేలాలంటే అద్భుతం చేయాల్సిన దశలో కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ గౌతం గంభీర్‌లు వ్యూహం మార్చారు.

అంతే.. టీమిండియా ఆట అదిరిపోయింది. స్కోర్‌బోర్డు రాకెట్ వేగంతో పరుగులు తీయగా.. బంగ్లాదేశ్ కెప్టెన్ నజ్ముల్ హుసేన్ శాంటోకు దిమ్మతిరిగిపోయింది. నాలుగో రోజు క్రీజులోకి రావడమే ఆలస్యం ఓపెనర్ యశస్వీ జైస్వాల్(72 : 51 బంతుల్లో12 ఫోర్లు, 2 సిక్సర్లు) అటాకింగ్ గేమ్ మొదలైంది. ఈ యంగ్‌స్టర్ తన సునామీ ఇన్నింగ్స్‌తో బంగ్లాదేశ్ బౌలర్లను బెంబేలిత్తించాడు. టీ20 తరహాలో చెలరేగి కేఎల్ రాహుల్ (68 : 43 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్లు) స్ట్రోక్ ప్లేతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. దాంతో.. టెస్టు క్రికెట్ చరిత్రలో పలు రికార్డులు బద్ధలయ్యాయి. అవేంటంటే..?

**జెట్ స్పీడ్‌తో..**

కాన్పూర్‌లో భారత జట్టు ఇన్నింగ్స్ ఆసాంతం మెరుపు వేగంతో సాగిపోయింది. యశస్వీ, రోహిత్‌ల విధ్వంసంతో 2.6 ఓవర్లకే భారత్ స్కోర్ 50 దాటింది. హిట్‌మ్యాన్ ఔటయ్యాక వచ్చిన శుభ్‌మన్ గిల్(39), యశస్వీకి పోటీగా దంచాడు. దాంతో, టీమిండియా స్కోర్ 10.1 ఓవర్‌కే 100 దాటింది. అనంతరం కేఎల్ రాహుల్(68), విరాట్ కోహ్లీ(47)ల దూకుడుతో 18.2 ఓవర్లకు 150.. 24.2 ఓవర్లకు 200లు చేరింది. టెస్టు క్రికెట్‌లో టీమిండియా ఇంత వేగంగా రన్స్ చేయడం ఇదే మొదటిసారి. అంతేకాదు నమ్మశక్యంకాని రీతితో 8.22 స్కోరింగ్ రేటుతో భారత ఇన్నింగ్స్ సాగడం పట్ల క్రికెట్ విశ్లేషకులు సైతం ఆశ్చర్యపోతున్నారు.

**ఏడాదిలో అత్యధిక సిక్సర్లు**

తొలి ఇన్నింగ్స్‌లో 11 సిక్సర్లు బాదిన టీమిండియా మరో రికార్డు సొంతం చేసుకుంది. ఒకే ఏడాదిలో అత్యధిక సిక్సర్లు కొట్టిన జట్టుగా రికార్డు నెలకొల్పింది. ఈ ఏడాది భారత జట్టు ఇప్పటికే 96 సిక్సర్లు బాదింది. దాంతో, 2022లో ఇంగ్లండ్ పేరిట ఉన్న 89 సిక్సర్ల రికార్డు తుడిచిపెట్టుకుపోయింది. 2021లోనూ టీమిండియా 81 సిక్సర్లతో చరిత్ర సృష్టించింది.





**కోహ్లీ.. 27 వేల పరుగులు**

టెస్టుల్లో 30వ సెంచరీకోసం నిరీక్షిస్తున్న విరాట్ కోహ్లీ ఉన్నంత సేపు ధనాధన్ ఆడాడు. హాఫ్ సెంచరీ చేజార్చుకున్నప్పటికీ కెరీర్‌లో మరో మైలురాయికి చేరాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 27 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. అతి తక్కువ ఇన్నింగ్స్‌ల్లో (594)లో భారత రన్ మెషీన్ ఈ ఫీట్ సాధించాడు. తద్వారా సచిన్ టెండూల్కర్, కుమర సంగక్కర, రికీ పాంటింగ్‌ల తర్వాత అత్యధిక రన్స్ చేసిన నాలుగో ఆటగాడిగా విరాట్ చరిత్రకెక్కాడు.

తొలి ఇన్నింగ్స్‌లో ఖలెద్ అహ్మద్ వికెట్ తీసిన రవీంద్ర జడేజా అరుదైన క్లబ్‌లో అడుగుపెట్టాడు. 74వ టెస్టులోనే అతడు 300 వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. తద్వారా సుదీర్ఘ ఫార్మాట్‌లో 3 వేలకు పైగా పరుగులు, 300 వికెట్లు చేసిన 11వ ఆటగాడిగా జడ్డూ రికార్డు సాధించాడు. జడేజా కంటే ముందు భారత బౌలర్లు కపిల్ దేవ్, రవిచంద్రన్ అశ్విన్‌లు ఈ ఘనతకు చేరువయ్యారు

### మను బాకర్ టు నీరజ్ చోప్రా..
### ఒలింపిక్స్, పారాలింపిక్స్ స్టార్స్‌కు
## నీతా అంబానీ ప్రత్యేక విందు

**ముంబయి:** ఇటీవలే పారిస్ వేదికగా జరిగిన ఒలింపిక్స్, పారాలింపిక్స్‌లో భారత క్రీడాకారులు సత్తా చాటిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సభ్యురాలు, రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్ పర్సన్ నీతా అంబానీ వారందరినీ ప్రత్యేకంగా సత్కరించారు. ముంబైలోని తన నివాసం అంటీలియాలో వారందరికీ ప్రత్యేక విందు ఇచ్చారు.

'యునైటెడ్ ఇన్ ట్రయంఫ్' పేరుతో ఆదివారం రాత్రి జరిగిన ఈ ప్రత్యేక వేడుకలో ఒలింపిక్స్, పారాలింపిక్స్‌లో పాల్గొన్న 140 మంది క్రీడాకారులు, అథ్లెట్లు పాల్గొన్నారు. ఒలింపిక్స్‌లో డబుల్ మెడలిస్ట్ మను బాకర్, నీరజ్ చోప్రా, హాకీ స్టార్ గోల్‌కీపర్ శ్రీజేశ్ సహా పారాలింపిక్ విజేతలు సింగ్, మోనా అగర్వాల్ తదితరులు అంబానీ ఇచ్చిన ప్రత్యేక ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా భారత్ కీ షాన్ అంటూ ఛాంపియన్లను నీతా అంబానీ పరిచయం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోను రిలయన్స్ ఫౌండేషన్ అధికారిక ఇన్‌స్టా పేజీలో పోస్టు చేశారు. ఈ వేడుకకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారాయి.




### భారత్‌తో పొట్టి సిరీస్..
## స్క్వాడ్‌లో విధ్వంసక ఆల్‌రౌండర్

**న్యూఢిల్లీ:** భారత పర్యటనలో ఆఖరి టెస్టు ఆడుతున్న బంగ్లాదేశ్ ఆ తర్వాత టీ20 పోరుకు సన్నద్ధం అవుతోంది. అక్టోబర్ 6న పొట్టి సిరీస్ మొదలు కానున్న నేపథ్యంలో సోమవారం బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు స్క్వాడ్‌ను ప్రకటించింది. టెస్టులు, వన్డేలకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న నజ్ముల్ హుసేన్ శాంటో ఈ ఫార్మాట్‌లోనూ జట్టును నడిపించనున్నాడు.

ఇక విధ్వంసక ఆల్‌రౌండర్ మెహిదీ హసన్ మిరాజ్, టీ20 వరల్డ్ కప్‌లో అద్భుతంగా రాణించిన యువకెరటం తౌహిద్ హృదయ్, పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌లను సెలెక్టర్లు ఎంపిక చేశారు. సీనియర్ ఆటగాడు మహ్మదుల్లా సైతం స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నాడు.

బంగ్లాదేశ్ స్క్వాడ్ : నజ్ముల్ హుసేన్ శాంటో(కెప్టెన్), తంజిద్ హసన్ తమీమ్, పర్వేజ్ హొసేన్ ఎమొన్, తౌహిద్ హృదయ్, మహ్మదుల్లా, లిట్టన్ దాస్, జకీర్ అలీ, మెహిదీ హసన్ మిరాజ్, షేక్ మహెదీ హసన్, రిషద్ హొసేన్, ముస్తాఫిజుర్ రెహ్మాన్, తస్కిన్ అహ్మద్,



షోరిఫుల్ ఇస్లాం, తంజిమ్ హసన్ షకీబ్, రకిబుల్ హసన్.

భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య అక్టోబర్ 6న పొట్టి సిరీస్ షురూ కానుంది. తొలి మ్యాచ్‌కు గ్వాలియర్‌లోని న్యూ మాధవరావు సింధియా స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. ఇక రెండో మ్యాచ్ ఢిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానంలో జరుగనుంది. ఇరుజట్ల మధ్య సాగనున్న ఆఖరి టీ20కి హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వేదిక.

### మా చేతుల్లో ఏమీ లేదు..
## ప్రభుత్వం అనుమతిస్తేనే పాకిస్థాన్‌కు

**న్యూఢిల్లీ:** వచ్చే ఏడాది చాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు ఆడుతుందా? లేదా? అనే విషయమై ఉత్కంఠ కొనసాగుతోంది. పాకిస్థాన్ ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీకి జట్టును పంపడానికి భారత క్రికెట్ నియంత్రణ మండలి సిద్ధంగా లేదు. భద్రతా కారణాల రీత్యా దాయాది దేశానికి జట్టును పంపడం తమకు సుతారము ఇష్టంలేదని బీసీసీఐ సెక్రటరీ జై షా ఇప్పటికే స్పష్టం చేశాడు. తాజాగా వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా సైతం అదే అభిప్రాయం వెలిబుచ్చాడు. ప్రభుత్వం అనుమతిస్తేనే చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా ఆడుతుందని ఆయన చెప్పాడు.

భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య కాన్పూర్‌లో రెండో టెస్టు జరుగుతుండగా.. రాజీవ్ శుక్లా మీడియాతో మాట్లాడాడు. ఈ సందర్భంగా చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా ఆడుతుందా? అనే ప్రశ్న ఎదురైంది. అందుకు.. చాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టును పాకిస్థాన్‌కు పంపాలా? వద్దా? అనే విషయమై ఇంకా నిర్ణయం తీసుకోలేదు.

అయితే.. మా నియమాల ప్రకారం అంతర్జాతీయ పర్యటనల కోసం ప్రభుత్వ అనుమతి తీసుకోవడం తప్పనిసరి.




భారత జట్టు ఏ దేశానికైనా వెళ్లాలా? వద్దా? అనేది ప్రభుత్వ ఇష్టం. ఈ విషయంలో మేమే చేయగలిగేది ఏమీ ఉండదు. ప్రభుత్వ ఆదేశాలను పాటించడమే మా విధి అని శుక్లా తెలిపాడు.

**అంతర్జాతీయ వేదికల మీదనే**

భారత్, పాకిస్థాన్‌ల మధ్య ద్వైపాక్షిక సిరీస్ జరిగి దాదాపు 11 ఏండ్లు కావొస్తోంది. ఆ తర్వాత ఇరు జట్లు అంతర్జాతీయ వేదికల మీదనే తలపడనున్నాయి. దాంతో.. ఐసీసీ నిర్వహించే వరల్డ్ కప్, టీ20 ప్రపంచ కప్‌లలో మాత్రమే చిరకాల ప్రత్యర్థుల మ్యాచ్‌లు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే.. నిరుడు ఆసియా కప్ హక్కులు దక్కించుకున్న పాకిస్థాన్‌కు బీసీసీఐ ఝలక్ ఇచ్చింది. హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తే తప్ప టీమిండియా ఆడదని సెక్రటరీ జై షా తేల్చి చెప్పాడు. దెబ్బకు దిగొచ్చిన ఐసీసీ.. చివరకు భారత జట్టు మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చింది.

కానీ.. వన్డే వరల్డ్ కప్ టోర్నీకి పీసీబీ భారత్‌కు తమ జట్టును పంపింది. దాంతో.. ఈసారి చాంపియన్స్ ట్రోఫీకి టీమిండియా వెళ్లక తప్పని పరిస్థితి. అయినా సరే.. ప్రభుత్వం నుంచి అనుమతి వస్తేనే భారత జట్టు చాంపియన్స్ ట్రోఫీలో ఆడుతుందని పీసీబీకి షా స్పష్టం చేశాడు. ఈ విషయమై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ.. షాల మధ్య పరోక్షంగా మాటల యుద్ధం నడిచింది. టీమిండియాను పాక్‌కు పంపడాన్ని నిరాకరిస్తూ భారత ప్రభుత్వం ఇచ్చిన లేఖ చూపాలని బీసీసీఐని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.

# సినిమా



## అలాంటి పాత్రలు చేయను

దేవర సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి సాలిడ్ ఎంట్రీ ఇచ్చింది బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్. ఎన్టీఆర్ హీరోగా వచ్చిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది జాన్వీ. "నేను జుట్టు లేకుండా ఉండే పాత్రలు అస్సలు చేయను. ఎంత కష్టమైనా భరిస్తాను కానీ జుట్టు మాత్రం కట్ చేసుకోను. నా మొదటి సినిమా దఢక్ కోసం కొంచెం జుట్టు కట్ చేశాను. అప్పుడు అమ్మ కోప్పడింది. ఏ పాత్ర కోసం అయినా సరే జుట్టును మాత్రం కట్ చేసుకోవద్దని చెప్పింది. ఆమె మాట నేను దాటను. అందుకే జుట్టు లేకుండా ఉండే పాత్రలు వస్తే చేయను అని చెప్పేస్తాను" అని చెప్పింది. ఇక జాన్వీ ప్రస్తుతం రామ్ చరణ్ సరసన ఆర్‌సి 16లో హీరోయిన్ గా నటిస్తున్నారు. బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న ఈ సినిమా త్వరలోనే మొదలుకానుంది.



## ఆయన ఒక లెజెండ్

ప్రముఖ నటి ఊర్వశి రౌతేలా నందమూరి బాలకృష్ణపై ప్రశంసలు వర్షం కురిపించింది. ప్రస్తుతం ఆమె బాలకృష్ణ ఎన్‌బీకే109 మూవీలో నటిస్తున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె బాలకృష్ణ గురించి మాట్లాడుతూ" నేను చాలా మంది పెద్ద హీరోలతో నటించాను. కానీ బాలకృష్ణ చాలా స్పెషల్. ఆయన ఒక లెజెండ్. పని పట్ల చాలా శ్రద్ధగా ఉంటారు. ఇతరులను చూసుకునే విధానం కూడా చాలా బాగుంటుంది. మరీ ముఖ్యంగా మహిళలతో చాలా మర్యాదగా నడుచుకుంటారు. అందుకే ఆయనంటే నాకు చాలా అభిమానం" అని చెప్పుకొచ్చింది ఊర్వశి. ప్రస్తుతం ఆమె బాలకృష్ణ గురించి చేసిన కామెంట్స్ నెట్టింట ట్రెండ్ అవుతున్నాయి.

## "తండేల్" నుండి శివపార్వతులు

అక్కినేని నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా వస్తున్న లేటెస్ట్ మూవీ తండేల్. గీతా ఆర్ట్స్ బ్యానర్ పై బన్నీ వాసు నిర్మిస్తున్న ఈ సినిమాను దర్శకుడు చందు మొండేటి తెరకెక్కిస్తున్నాడు. పాన్ ఇండియా లెవల్లో వస్తున్న ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. వాస్తవిక సంఘటనల ఆధారంగా వస్తున్న ఈ సినిమాలో శివరాత్రి బ్యాక్డ్రాప్ లో ఒక సాంగ్ ఉండనుందట. ఆ పాట సినిమాకు హైలెట్ గా నిలువనుందట. తాజాగా ఆ పాట నుండి ఓ పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. నాగ చైతన్య, సాయి పల్లవి శివపార్వతులుగా ఉన్న ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న తండేల్ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.



## మిథున్ చక్రవర్తికి "దాదాసాహెబ్ ఫాల్కే అవార్డ్"

దేశంలోనే సినీ రంగానికి సంబంధించి ప్రతిష్టాత్మకంగా భావించే అవార్డుల్లో దాదాసాహెబ్ ఫాల్కే అత్యంత కీలకమైనది. ఈ ఏడాది ఈ అవార్డుకు ప్రముఖ బాలీవుడ్ నటుడు మిథున్ చక్రవర్తి ఎంపికయ్యారు. ఈ విషయాన్ని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తాజాగా అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 8న జరగనున్న 70వ జాతీయ చలనచిత్ర అవార్డుల వేడుకలో మిథున్ చక్రవర్తి ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. ఇంతటి ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక అవడంపట్ల సంతోషం వ్యక్తం చేశారు మిథున్ చక్రవర్తి. ఈ సందర్భంగా ఆయనకు సినీ, రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.



## జీబ్రా మూవీ టీజర్ విడుదల

**టాకీస్:** యువ నటుడు సత్యదేవ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'జీబ్రా' లక్ ఫేవర్స్ ది బ్రేవ్.. అన్నది ఉపశీర్షిక. ఈ సినిమాకు ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహిస్తుండగా.. ఓల్డ్ టౌన్ పిక్చర్స్, పద్మ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, బాలసుందరం, దినేష్ సుందరం సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ మూవీని అక్టోబర్ 31న తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ




క్రమంలోనే తాజాగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ చూస్తుంటే యాక్షన్ క్రైమ్ కామెడీగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. మత్తు వదలరా ఫేం సత్య కూడా టీజర్‌లో మరోసారి నవ్వులు పూయించాడు. ప్రియా భవానీ శంకర్ , జెన్నిఫర్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో పుష్ప సినిమాతో ఫేమస్ అయిన ధనంజయ (జాలిరెడ్డి) విలన్ పాత్రలో నటిస్తున్నాడు. సునీల్ సత్యరాజ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## పెద్దనాన్న మూవీలో అకీరా? నిజమేనా?

టాలీవుడ్ లో ప్రముఖ కుటుంబాల్లో ఒకటైన మెగా కాంపౌండ్ నుంచి ఇప్పటికే అనేక మంది హీరోలు ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన విషయం తెలిసిందే. తమ టాలెంట్ ఏంటో చూపిస్తూ సత్తా చాటుతున్నారు మెగా హీరోలు. అయితే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కొడుకు అకీరా నందన్ సినీ ఎంట్రీ ఎప్పుడెప్పుడా అని ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ స్టార్



గెలిచాక.. అకీరా నందన్ మీడియాలో బాగా కనిపించడంతో త్వరగా సినిమాల్లోకి తీసుకొచ్చేయ్ అన్న అంటూ పవన్ కు రిక్వెస్ట్ చేశారు. Also Read 15 ఏళ్ల నటిని బలవంతంగా ముద్దాడిన పెద్ద హీరో? అయితే అకీరా నందన్ కు మ్యూజిక్ పై ఎంత ఇంట్రెస్ట్ ఉందో అందరికీ తెలిసిందే. ఆ విషయాన్ని తల్లి రేణు దేశాయ్ ఇప్పటికే పలుమార్లు తెలిపింది.



ఈ హన్సిక చిత్రాలు ప్రతి విధంగా ఫ్యాషన్ స్ఫూర్తి హన్సిక కెరీర్ వర్ధిల్లుతూనే ఉంది మరియు ఆమె తమిళం, కన్నడ మరియు హిందీ చిత్రాలలో నటించిన వివిధ చిత్ర పరిశ్రమలలోకి ప్రవేశించింది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.